## 'సిఎంఆర్ఎఫ్' చెక్కులు అందజేత



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: అనారోగ్యానికి గురై ఆసుపత్రిల్లో చేరిన బాధిత కుటుంబాలకు కొండ పోచమ్మ ఆలయం మాజీ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అదే విధంగా పలువు మండలం లోని దౌలాపూర్ గ్రామానికి చెందిన పలువురు బాధితులకు ఈ చెక్కులను సోమవారం వారి చేతుల మీదుగా అందుకున్నారు. అదే విధంగా తిగుల్ గ్రామానికి చెందిన వడ్ల కలమ్మకు మాంజురైన సిఎంఆర్ఎఫ్ చెక్కును గజ్వేల్ ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి అందజేశారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



ప్రజాపక్షం/ రుద్రంగి : రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో ఈద్గా వద్ద రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ సం ఘం మండల అధ్యక్షుడు మహమ్మద్ సాదుల్లా మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు అందరం ఉపవాస దీక్షలు చేస్తూ అల్లా ఆశీస్సులు పొందుతామని, నమాజ్ చేసిన అనంతరం ఒకరికి ఒకరు ఈద్ ముబారక్ చెప్పుకుంటూ ఆలాయ్ బలాయ్ తీసుకుని రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకున్నట్లు తెలిపారు. రంజాన్‌ను ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ఎస్సై అశోక్ ఈద్గావద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## తాగునీటి కష్టాలలో గిరిపుత్రులు



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: వేసవిలో ఎండలకు అల్లాడుతున్నామని తాగునీటి కోసం వ్యవసాయ బావుల వద్ద నీటిని తెచ్చుకుంటున్నామని గుండారం గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. డ్రమ్ము లతో పట్టుకుంటున్నామని, నీటి పంపులు అంతకు ముందు వచ్చాయని, ఇప్పుడు రావడం లేదని నీటి కష్టాలు తప్పడం లేదని అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలని కోరుతున్నారు. నీటి నిల్వలు ఉండక పోవడమే కారణమని మరి కొంత మంది తెలుపుతున్నారు. అధికారులు మొద్దు నిద్రవీడి మండల ప్రజలపై దృష్టి పెట్టాలంటున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి సంతోష్ కుమార్‌ను వివరణ కోరగా పైపులు పగిలిపోతున్నాయని, కొన్నిచోట్ల లీకేజిలు ఏర్పడుతున్నా యన్నారు. సమస్యలు తమ దృష్టికి రాగానే తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టామన్నారు. ఎవరైన నీటి పంపులు పగులగొడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. ప్రస్తుతం నీటి కొరత లేదని మిషన్ భగీరథ నీళ్ళు వదులుతున్నామన్నారు. కావాలని కొంతమంది తమపై సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని సమాధానమివ్వడం కొసమెరుపు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

### మున్సిపల్ కమిషనర్ నాగరాజు



ప్రజాపక్షం/చొప్పదండి : వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని చొప్పదండి మున్సిపల్ కమిషనర్ కె.నాగరాజు అన్నారు. చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో పట్టణానికి చెందిన ఎస్‌బిఐ బ్యాంకు క్లర్క్ పిట్టల అనూష తన తండ్రి లచ్చయ్య, నానమ్మ తాతయ్య వెంకటయ్య లక్ష్మిల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేం ద్రా న్ని కమిషనర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసర గ్రా మాల నుంచి చొప్పదండి పట్టణానికి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని, వారి దాహా ర్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మున్సి పల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, ఎస్‌బిఐ బ్యాంకు క్లర్క్ కల్పన, అనూష కుటుంబ సభ్యులు రాజ్యలక్ష్మి, మధు, రాజు, నాగరాజు, కొలిమికుంట మాజీ సర్పంచ్ మల్లేశం, పెద్దెల్లి శ్రీను తదితరులున్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్లబ్యాడ్జీలతో నిరసన




ప్రజాపక్షం/చొప్పదండి : కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకో వాలని జామా మస్జిద్ అధ్యక్షుడు అభిద్ అలీ డిమాండ్ చేశారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు సూచ నలతో సోమవారం చొప్పదండి పట్టణంలోని పాత ఈద్గా వద్ద ప్రార్థనల అనంతరం వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జిలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్యులర్ భావాలు కలిగిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమకు మద్దతు ఇస్తారని, పార్లమెంటు ఉభయసభల్లోనూ కాంగ్రెస్ వ్యతిరేకంగా ఓటు వేస్తుందని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉలేమాలు, మత పెద్దలు, ముస్లింలు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలని వినతి



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండల రై తుల సమస్యలను ఆదుకో వాలని కరీంనగర్ ఎంపి, కేంద్ర హోంశాఖ సహా య క మంత్రి బండి సంజయ్ ను మహిళా మోర్చా అధ్యక్షురాలు దాసరిపూర్ణిమ గణేష్ కలిసి ఎల్లారెడ్డిపేట మండల రైతుల సమస్య లపై వివరించారు. ఆదివారం ఆయన నివాసం వద్ద కలిసి రోడ్డుమార్గం రైతులకు సుగుమంగా లేదని వినతి పత్రంలో పేర్కొ న్నారు. గొల్లపల్లి అక్కపల్లికి వెళ్ళే బ్రిడ్జి మార్గం బాగు లేదని అసంపూర్తిగా పనులు ఉన్నాయని వాటి కోసం ఎంపి నిధులను విడుదల చేయాలని కోరారు. ఎల్లారెడ్డిపేట మండల ప్రాంత వాసులకు అందుబాటులో ఉండాలని పలు సమస్యలు వివరించారు. ఈ సమస్యపై బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లుగా దాసరి పూర్ణిమ మీడియాతో అన్నారు.1200 వందల ఎకరాల విస్తీర్ణంలో గల ఆయకట్టు రైతులను ఆదుకోవాలని చెప్పిట్లు తెలిపారు.

## 'ముఖ్యమంత్రి సహాయ నిధి' పేదలకు వరం: ఎమ్మెల్యే



ప్రజాపక్షం/దుబ్బాక: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం దుబ్బాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దుబ్బాక నియోజకవర్గంలోని దుబ్బాక, మిరుదొడ్డి, రాయపోల్, తొగుట, దౌల్తాబాద్ మండలాకు చెందిన లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఇండియ స్కిల్ యూనివర్సటీ నిర్మా ణం కోసం హబ్సిపూర్ గ్రామ శివారులో 25 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హబ్సిపూర్ నుండి దుబ్బాక మీదుగా లచ్చపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం 35 కోట్లు నిధులు కేటాయించిన సిఎం రేవంత్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య , ఇస్తారిగల్ల చరణ్‌తేజ (అడ్వ కేట్), ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# కరీంనగర్‌లోని సర్వే నెంబర్ 100లో
# భూ ఆక్రమణలపై విచారణ

### సిపిఐ నగర సమితి డిమాండ్



ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి : కరీంనగర్ నగరంలోని శ్రీపురం కాలనీ మెయిన్ రోడ్డును ఆనుకుని ఉన్న సర్వే నెంబర్ 100లో భూ ఆక్రమణలు జరిగాయని గత రెండు రోజులుగా టెంట్లు వేసుకుని నిరసన తెలుపుతున్నా పట్టించుకునే నాధుడే లేకపోవడం పట్ల సిపిఐ నగర సమితి తీవ్రంగా ఖండించింది. 70 సంవత్సరాలకు పైగా గడప పర్వతాలు పేరిట ఉన్న 61 గుంటల స్థ లాన్ని రెనే హాస్పిటల్ డాక్టర్ బంగారు స్వామి కబ్జా చేయడం విచారకరమన్నారు. సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజులు బాధితుల శిబిరాన్ని సం దర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్ల రూపాయలు విలువ చేసే భూమిని అప్పనంగా లాక్కోవాలని డాక్టర్ బంగారు స్వామి, కొందరు అధికార పార్టీకి చెందిన ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న రాజకీయ నాయకుల అండతో కబ్జా చేయాలని చూడడం సిగ్గుచేటన్నారు. 1954లో గడప పర్వతాలు పేరిట ఉన్న భూమి 1995 సంవత్సరంలో రెవెన్యూ మోటివేషన్ పర్వతాలు ఏకైక కూతురు లింగంపల్లి పోచమ్మ పేరుమీద అయ్యిందని , 2021 సంవత్సరంలో పోచమ్మ చని పోగా దీనిపై కబ్జాదారుల కన్ను పడిందన్నారు. లింగంపల్లి పోచమ్మ పేరు మీద ఉన్న స్థలాన్ని వేరే ఇతర బెజ్జంకి కొండయ్య అనే వ్యక్తి చేత కొందరు తప్పుడు డాక్యు మెంట్లు సృష్టించి కబ్జా చేయాలని చూస్తున్నారన్నారు. వెంటనే రెవె న్యూ అధికారులు స్పందించి ఈ సర్వే నెంబర్‌లో ఉన్న మొత్తం భూమిని కొలతలు వేసి అసలైన పట్టాదారులకు భూమిని ఇవ్వాలని, కబ్జాలు చేస్తున్న వారు ఎంతటి వారైనా వారిని కఠినంగా శిక్షించాలని, అధికార పార్టీ నాయకులపై వారి అధిష్టానానికి ఫిర్యాదులు చేస్తామని హెచ్చరించారు.

## పాలకవర్గం కక్ష సాధింపు ధోరణి

### ✻ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్యవేదిక



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : రాజకీయ కక్ష సాధింపు ధోరణితో సెస్ పాలకవర్గం వ్యవహరిస్తుందని వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్య వేదిక నాయకులు అన్నారు. సిరిసిల్ల వస్త్ర వ్యాపార సంఘ భవనంలో వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాటిపాముల దామోదర్, పంతం రవి, ఆడెపు భాస్కర్‌లు మాట్లాడారు. సెస్ పాలకవర్గం గత నాలుగు రోజుల్లోనే సుమారు 250పై చిలుకు విద్యుత్ కనెక్షన్లు తొలగించడం జరిగిందని దీని వల్ల సుమారు 2000 మంది కార్మికులకు పండగ పూట ఉపాధి లేక రోడ్డున పడ్డారని, గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్ర భుత్వం ఒక్కొక్కటిగా సవరిస్తూ ఇప్పుడిప్పుడే ప్రభుత్వ ఆర్డర్లను ఇస్తూ ఉపాధి కల్పించే ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో సెస్ పాలకవర్గం ఇలా వ్యవహరించడం బాధాకరమన్నారు. అకారణంగా విద్యుత్ కనెక్షన్లు తొలగించడం సరైన విధానం కాదని వాస్తవానికి సెస్ మనుగడే సిరిసిల్లపవర్‌లూ వస్త్ర వ్యాపారంపై ఆధార పడి ఉందని ఆ విషయాన్ని సెస్ పాలకవర్గం మరచి రాజకీయ కారణాలతో ప్రస్తుత ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే దురాభిప్రాయంతో ఇలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే కేటిఆర్ సిరిసిల్ల వస్త్ర పరి శ్రమ అనుబంధ సంఘాల జేఏసిని ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లి ఈ సమస్యకు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, రాజు,బండారి అశోక్ , ఏనుగుల ఎల్లయ్య, దూడం శంకర్, గోవిందు రవి,మండల బాలరాజు, కార్మికులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక సిద్దిపేట

### -సిద్దిపేట కాంగ్రెస్ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ




ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : సిద్దిపేట లో హిందూవులు, ముస్లింలు సోదరభావంతో మెలగుతారని మత సామరస్యానికి ప్రతీక సిద్దిపేట అని నియోజక వర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి పూజల హరి కృష్ణ అన్నారు. రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ముస్లిం సోదరులకు కాంగ్రెస్ ఇన్‌చార్జి పూజల హరి కృష్ణ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పూజల హరికృష్ణ మాట్లాడుతూ రంజాన్ పండుగ కుల, మతాలకు అతీతంగా జరుపుకునే పం డుగ అన్నారు. హిందూ, ముస్లీంలు కలయిక సిద్దిపేట శాంతియుతంపగా జరుపుకు నే పండుగన్నారు. రంజాన్ మాసంలో ముస్లీం లు భక్తితో నెలరోజులపాటు ఉపవాసదీక్ష చేపట్టి పవిత్రంగా ఉంటు ఆనంతరం రంజాన్ ను అత్యంత గొప్పగా జరుపుకుంటారన్నారు. బిఆర్ఎస్ ముస్లింల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ముస్లీం మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అత్తు ఇ మామ్, గంపమహేందర్‌రావుజ, కలీమోద్దీన్, జీవన్‌రెడ్డి, మార్క సతీష్, ఎల్లం యాదవ్, సాకి ఆనంద్, దాస అంజయ్య, ముద్దం లక్ష్మి, వాహెబ్, గయాసోద్దీన్,ఆలకుంట మహేందర్,అజ్మత్, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తీర్చండి

### ఎల్ఎండిలో నీరు నింపకపోతే ఆందోళనలు
### ఎమ్మెల్యే గంగుల కమలాకర్



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : రాబోవు మూడు నెలల్లో కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధి లోని ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉన్నందున పరిష్కారం చూపాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. సోమవారం బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి గంగుల కమలాకర్ మానేరు డ్యాంలోని నీటిమట్టాన్ని పరిశీలించి అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఎల్ఎండి ద్వారా కరీంనగర్ నగరానికి త్రాగునీటి సరఫరాతో పాటు దిగువ ప్రాంతమైన సూర్యాపేట వరకు తాగు, సాగునీరు అందిస్తుందన్నారు. అంతే కాకుండా కరీంనగర్ చుట్టుపక్కల గల 12 లక్షల మందికి మిషన్ భగీరథ ద్వారా మంచినీటినందిస్తుందని పేర్కొన్నారు. కరీంనగర్ నియోజక వర్గంలో సాగునీటిని వదలక పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం త్రాగునీరు అందించి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర బిఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్ రావు, మాజీ కార్పొరేటర్లు వాల రమణారావు, మేచినేని అశోక్ రావు, బోనాల శ్రీకాంత్, ఐలేందర్ యాదవ్, దుర్శేడు మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్‌రావు, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, సుడా మాజీ డైరెక్టర్ నేతి రవివర్మ, నాయకులు నారదాసు వసంతరావు, వొడ్నాల రాజు, గడ్డం ప్రశాంత్ రడ్డి, చల్లోజు శ్రీనివాస్, పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

## హంతకులను కఠినంగా శిక్షించాలి

### విచారణ కోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి
### పౌరహక్కుల సంఘం, ప్రజాసంఘాల డిమాండ్




ప్రజాపక్షం/పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలో మార్చి 27న ప్రేమ పేరుతో హత్య చేయబడిన పూరేళ్ళ సాయికుమార్ కుటుంబాన్ని పౌరహక్కుల సంఘం, విప్లవ రచయితల సంఘం, తెలంగాణ ప్రజాఫ్రంట్, దళిత లిబరేషన్ ఫ్రంట్ నాయకులు పరామ ర్శించి, హత్య జరిగిన ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహి ంచిన విలేకరుల సమావేశంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడీ సుదర్శన్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య మాట్లాడారు. సాయి కుమార్ గౌడ కులానికి చెందిన పరుశరాములు, జ్యోత్స్న దంపతుల కుమారుడని, అదే గ్రామానికి చెందిన ముదిరాజ్ కులానికి చెందిన ముత్యం సమత, సదయ్యల కుమార్తెతో గత రెండు సంవత్సరాలుగా ప్రేమలో ఉన్నారని తెలిపారు. అమ్మాయి చదువు పూర్తయిన తర్వాత పెళ్లి చేసుకోవాలని భావిస్తున్న వేళ, ఈ వ్యవహారాన్ని అంగీకరించని అమ్మాయి తల్లిదండ్రులు ముత్యం సదయ్య, సమత, ఆమె మేన మామ సిద్ధ సారయ్య, చీకటి మల్లయ్య, హరీష్ కలిసి సాయి కుమార్‌ను పుట్టినరోజు వేడుకలో గొడ్డలితో నరికి హత్య చేశారని ఆరోపించారు. ముప్పిరి తోట ఘటనపై సమగ్ర విచారణ జరిపించి హంతకులను కఠినంగా శిక్షించాలని, మిగిలిన ఇద్దరినీ వెంటనే అరెస్ట్ చేయాలని, కేసు విచారణ కోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని, బాధిత కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషి యో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్య క్షులు రాజగోపాల్, విప్లవ రచయితల సంఘం జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, పౌరహక్కుల సంఘం నాయకులు బొంకురి లక్ష్మ ణ్, తదితరులు పాల్గొన్నారు.

## యాదవులకు ఉగాది అవార్డులు

### సమష్టి కృషితో విజయవంతం
### అఖిల భారత యాదవ సంఘం నాయకులు



ప్రజాపక్షం/పెద్దపల్లి : విశ్వవసు ఉగాది సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ, యాదవ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు వైభవంగా జరిగాయి. వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న యాదవులను ఉగాది అవార్డులతో సన్మానించారు. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లిజిల్లా అధ్యక్షుడు మే కల మల్లేశం యాదవ్, యాదవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్, ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ చిలారపు పర్వతాలు యాదవ్‌లు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన పెద్దపల్లి యాదవ కుల బంధువులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణం, భక్షాలు, ఉగాది పచ్చడి పంపిణీ వంటి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. గొల్లెల కాపరుల సంక్షేమ సంఘం, యువజన విభాగం, మహిళా సంఘం, విద్యార్థి విభాగం, గ్రాడ్యుయేట్ అసోసియేషన్, అన్ని మండలాల అధ్యక్షులు సహకరించినట్లు తెలిపారు.

# ముస్లింల సంక్షేమానికి కెసిఆర్ పెద్దపీట

### మాజీ మంత్రి హరీష్‌రావు



ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి : ముస్లింల సంక్షేమానికి కెసిఆర్ పెద్దపీట వేశారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ గత పదేండ్ల కాలంలో హిందూవుల అభివృద్ధికి కెసిఆర్ ఏవిధంగా కృషిచేశారో అదే విధంగా మైనార్టీల అభ్యున్నతికి కెసిఆర్ కృషిచేశారని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. ముస్లిం మైనార్టీలకు మాజీ మంత్రి హరీశ్‌రావు రంజాన్ శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో పాటు అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేయా లన్నారు. రంజాన్ పండుగ, హిందూ. ముస్లిం అనే భేదాభిప్రాయాలు లేకుండ ప్రశాంత వాతా వరణంలో జరుపుకోవాలన్నారు. ఆదివారం కొత్త సంవత్సరాది ఉగాది పర్వదినం రోజున ముస్లీంలు హిందూ వులకు శుభాకాంక్ష లు తెలిపారని, అదే విధంగా రంజాన్ సందర్భం గా ముస్లింలకు హిందువులు ఆలింగనం చేసుకొ ని ఈద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారన్నారు. ఏన్నో ఏండ్ల నుండి మన దేశం, మన రాష్ట్రం మతాలకు అతీతంగా సోదర భావంతో ఒకరి పండుగలను ,ఒకరి సంప్రదాయాలను పరస్పరం గౌరవించుకుంటూ ఎంతో సఖ్యతతో జీవిస్తున్నారన్నారు. సిద్దిపేటలో రంజాన్ వేడుకలను సోమవారం ఘనంగా జరుపు కున్నారు. ముస్లిం సోదరులు వేలాది మంది రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ఎక్బాల్‌మీనార్ ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎక్బాల్ మీనార్ వద్ద సిద్దిపేట పురపాలక సంఘం పక్షాన ప్రత్యేక వేదిక ఏర్పాటు చేశారు. ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఆనంతరం ఈద్ ముబారక్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా వద్ద బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేసుకుని హిందువులను ఒకరినొకరు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు, మున్సి ల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, మున్సిపల్ కౌన్సిలర్లు, సిద్దిపేట నియోజక వర్గం కాంగ్రెస్ ఇంచార్జి పూజల హరి కృష్ణ. మున్సిపల్ కౌన్సిలర్లు, ముఖ్యమైన నాయకులు తదితరులు పాల్గొ న్నారు.

## మైనారిటీల అభ్యున్నతికి కృషి

### మాజీ ఎంఎల్ఎ హన్మంత్‌రావు



ప్రజాపక్షం/సిద్దిపేటప్రతినిధి : మరో పదేండ్ల పాటు కాం గ్రెస్ సర్కార్‌ను అల్లా ఆశీర్వదిం చాలని సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌రావు అన్నారు. సోమవారం మాజీ ఎంఎల్ఎ హన్మంత్‌రావు, సిద్దిపేట నియోజక వర్గం ఇన్‌చార్జి పూజల హరికృష్ణతో కాంగ్రెస్ నేతలు అత్తు ఇమామ్, కలిమోద్దీన్, వహిద్‌ఖాన్ ఇంటికి వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంత్‌రావు మాట్లాడుతూ మైనార్టీలు ఆర్థికంగా ఎదిగేందుకు బడ్జెట్‌లో కోట్లాది నిధులు కేటాయించినట్లు తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకంలో మైనార్టీలకు యూ నిట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ముస్లిం సోదరులు బంధువులు, కుటుంబ సభ్యులతో కలసి రంజాన్ పండగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంప మహేందర్‌రావు, సాకి ఆనంద్, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్ : సిద్దిపేట పట్టణంలోని కాళ్లకుంట కాలనీలో నివాసం ఉంటున్న వేములఘట్ గ్రామానికి చెందిన దమ్మి శ్రీనివాస్(49) రోడ్డు ప్రామాదానికి గురై చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. సిద్దిపేట త్రీటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు దమ్మి శ్రీనివాస్ 29 వ తేదీ(శనివారం)న ద్విచక్ర వాహనం టివిఎస్ ఎక్స్ఎల్‌పై కాళ్లకుంట కాలనీకి వస్తుండగా సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామ శివారులోని బైపాస్ రోడ్డుపై సిద్దిపేట మెడికల్ కాలేజికి వెళ్లే రోడ్డు వద్ద రాత్రి 11గంటలకు గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తలకు,శరీర భాగాలకు బలమైన రక్త గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం సిద్దిపేటలోని లోహిత్‌సాయి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తేది ఆదివారం రాత్రి 9 గంటలకు మృతి చెందినట్లు తెలిపారు. కొడుకు దమ్మి అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని త్రీటౌన్ పోలీసులు తెలిపారు.

## దుద్దెడలో ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య



ప్రజాపక్షం/కొండపాక : ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొండపాక మండలం దుద్దెడలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. త్రీ టౌన్ పోలీసులు అందించిన వివరాల ప్రకారం దుద్దెడ గ్రామానికి చెం దిన రోడ్డ మల్లేశం (31) గూడ్స్ వాహనం నడుపుతూ జీవనం సాగిస్తున్నాడని, మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆదివారం తన వాహనం టైర్ పంక్చర్ చేపించుకొని వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. ఇంట్లో నుంచి ఉదయం వెళ్లిన మల్లేశం రాత్రి వరకు రాకపోవడంతో భార్య అనూష తండ్రి శంబయ్య తల్లి వెతుకుచుండగా రాత్రి సమయంలో వారి వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరి వేసుకొని వేలాడుతున్న విషయాన్ని మృతు ని చిన్నాన్న లక్ష్మ ణ్ గుర్తించి వారి కుటుంబ సభ్యులకు తెలిపినట్లు తెలిపారు. మల్లేశం కొద్ది రోజులుగా తాగుడుకు అలవాటు పడి అప్పులు ఎక్కువై మాన సికంగా బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకొని చనిపోయడాని భార్య అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

